క్లుప్తంగా

చెరువులోని గుంతలు పూడ్చాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: చౌటకూరు మండలంలోని శివంపేట గ్రామంలో ఉన్న దేవాలయం సమీపంలో ఉన్న చెరువులో ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శివంపేట గ్రామస్తులు సోమవారం డీఆర్‌ఓ మెంచు నాగేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ చెరువులో పెద్దపెద్ద గుంతలు ఉండడంతో పశువులే కాకుండా మనుషులు సైతం గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. దీంతో వెంటనే అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని కోరారు.

వర్షాల స్వామికి వరద పాయసం



వరద పాయసం సమర్పించడానికి వెళ్తున్న రైతులు

కోహీర్(జహీరాబాద్): వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని కోరుతూ మునీశ్వరస్వామికి సోమవారం రైతులు వరద పాయసం సమర్పించారు. మండలంలోని బిలాల్‌పూర్ గ్రామ శివారులో వెలిసిన మునీశ్వరస్వామిని వర్షాల దేవుడుగా కొలుస్తారు. స్వామి వారికి వరద పాయసం సమర్పిస్తే వర్షాలు కురుస్తాయని రైతుల ప్రగాఢ విశ్వాసం. కోహీర్ ఖస్బా హనుమాన్ మందిరం నుంచి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వామివారి సన్నిధికి ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పాయసం సమర్పించారు. కార్యక్రమంలో రైతులు బస్వరాజ్, దశరథ్‌రెడ్డి, పాపిరెడ్డి, ఈశ్వరయ్య, సంగయ్య, రాములు, మల్లారెడ్డి, రాజారెడ్డి, జనార్దన్‌రెడ్డి, అనిల్, వేణు, ప్రవీణ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ స్వప్నభాస్కర్

న్యాల్‌కల్(జహీరాబాద్): గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ అన్నారు. రూ.10లక్షలు సీడీఎఫ్ నిధులతో స్థానిక ఖాదర్ ఇంటి నుంచి శివాజీ విగ్రహం వరకు వేయనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలను నిర్మించినట్టు తెలిపారు. అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శివశంకరయ్యస్వామి, నాయకులు ఖాదర్‌సాబ్, వెంకట్, సత్యనారాయణ, శివరాజ్, బస్వరాజ్, మక్సూద్, హోతి నాగిశెట్టి, శివన్న, రాములు, విఠల్‌రెడ్డి, జమీల్ అహ్మద్, అంజన్న, యూనుస్‌ఖాన్, నర్సింహులు, కిష్టన్న, శివస్వామి పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధికి చెందిన శేఖర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడు. దీంతో వైద్యఖర్చులు అధికమవడంతో బాధిత కుటుంబానికి రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, బీఆర్‌ఎస్ నాయకులు బండి మోహన్, బాబీ, లక్ష్మీకాంత్, దీపక్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలం బంద్రాస్‌పల్లికి చెందిన అనితకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.21వేలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సంబంధిత చెక్కును ఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు రోషన్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. సర్పంచ్ కిష్టయ్య, ఖానాపూర్(కే) సర్పంచ్ కవితాగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

కనులపండువగా గురుపౌర్ణమి



రామచంద్రాపురం: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



హత్నూరలో..



రామచంద్రాపురం: సాయినగర్‌కాలనీలో..

జిల్లా వ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలను భక్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు ఆలయాలను సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గురుపౌర్ణమి విశిష్టతను వివరించారు. భక్తుల రాకతో ఆలయాలు కిక్కిరిశాయి. ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు అన్నదానం చేశారు.



జహీరాబాద్: వేడుకలకు హాజరైన భక్తులు



సంగారెడ్డి టౌన్‌లో..



సంగారెడ్డి అర్బన్: పూజలు చేస్తున్న భక్తులు



నారాయణఖేడ్: సాయిబాబా ఆలయంలో..



సంగారెడ్డి అర్బన్: పూజలు చేస్తున్న చింతా ప్రభాకర్

రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు సరికాదు

వట్‌పల్లి(అందోల్): రాజకీయాల్లో హుందాగా ప్రవర్తించాలని, వ్యక్తిగత విమర్శలు సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేశ్ జోషి అన్నారు. ఓ దినపత్రిక కటింగ్‌ను వాట్సాప్ స్టేటస్ పెట్టుకున్నందుకు వట్‌పల్లికి చెందిన ఓ బీఆర్‌ఎస్ నాయకుడు దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చాందుమియా కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఎస్‌ఐ అంబర్యాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ జోషి మాట్లాడుతూ సోషల్ మీడియాలో బీఆర్‌ఎస్ నాయకులు వారి స్థాయిని మరచి మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహాపై పరుష పదజాలంతో విమర్శలు చేయడం సరికాదన్నారు. అధికారం శాశ్వతం కాదన్నారు. వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింలు, మేడికుంద గ్రామ పార్టీ అధ్యక్షుడు కమూర్‌రావు, నాయకులు వెంకట్‌రావు, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌ను కలిసిన ఏఎంసీ చైర్‌పర్సన్

కొండాపూర్(సంగారెడ్డి): ఇటీవలే నూతనంగా నియామకమైన సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కృపకుమార్ సోమవారం సదాశివపేటలో రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమించినందుకు మంత్రి హరీష్‌రావుతో పాటు జిల్లా నాయకులకు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు కృపకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చింతా ప్రభాకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కొండాపూర్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఎంపీటీసీలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాందాస్ నాయకులు పాండురంగం, శేఖర్, పులిమామిడి రాజు, ప్రభుగౌడ్, మల్లాగౌడ్, రుక్మోద్దిన్ పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌ను అభినందిస్తున్న చింతా ప్రభాకర్

వంట గ్యాస్ మ్యాండేటరీ తనిఖీలు చేయించుకోండి

నారాయణఖేడ్: వినియోగదారుల భద్రత దృష్ట్యా భారత్‌గ్యాస్ వినియోగదారులు ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభించనున్న మ్యాండేటరీ తనిఖీలు చేయించుకోవాలని నారాయణఖేడ్ ఉమా సంగమేశ్వర గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మహిపాల్‌రెడ్డి కోరారు. ప్రతీ రెండేళ్లకు ఒకసారి ఈ తనిఖీలు నిర్వహిస్తుంటారన్నారు. మ్యాండెటరీ టీం ప్రతీ భారత్ గ్యాస్ వినియోగదారుడి ఇంటికి వచ్చి వంటగదిలోని గ్యాస్‌పాయ్యి, సిలిండరు, పైపు, రెగ్యులేటర్ తదితర వాటిని తనిఖీ చేస్తారని తెలిపారు. ఖేడ్ ఏజెన్సీ పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్‌ఐ ఏడుకొండలుకు సన్మానం



ఎస్‌ఐని సన్మానిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: ఖేడ్ ఎస్‌ఐగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తాహెర్‌అలీ, సాయిలుపటేల్, మాణిక్‌రావు, నెహ్రూనాయక్, సాయిలు, శివకుమార్, రూప్‌సింగ్, బస్వరాజ్‌పాటిల్, గంగయ్యస్వామి, సర్దార్‌నాయక్ పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



సంధ్య

వట్‌పల్లి(అందోల్): అందోల్ మండల పరిధిలోని అక్సాన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సంధ్య బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం పెంచలయ్య తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు సంధ్యను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

◆ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. సిరిపురం పాఠశాల అభివృద్ధికి రూ.5లక్షలను కేటాయించినట్టు తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంపీపీ నర్సింహులు, జెడ్పీటీసీ ఆంజనేయులు, సర్పంచ్ విజయలక్ష్మి నరేందర్, పీఏసీఎ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం, నాయకులు రవికిషోర్, అజ్మత్‌అలీ, సాయి పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆ బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు



మాట్లాడుతున్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని మంత్రికుంట గ్రామంలో ఎన్ఎంఆర్ యువసే ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాను స్థాపించిన ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నిరుపేదల కోసం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆదిరాజు, శ్రీకాంత్, శివ, పోచయ్య, సదీప్, శేఖర్ పాల్గొన్నారు.

ధ్యాన మందిర నిర్మాణానికి విరాళం

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో నిర్మిస్తున్నమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా నిర్మించే స్వామివారి ధ్యాన మందిరానికి చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ.5లక్షల విరాళాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ నిర్వాహకులు భరత్‌చారి, విఠల్‌చారి, సంతోష్‌చారి, అంజన్నచారి, కళ్యాణ్‌చారి, అశోక్‌చారి, యాదయ్యాచారి పాల్గొన్నారు.

‘బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం’



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం అగ్రభాగాన నిలిచిందని మాజీ మంత్రి, బీజేపీ బాబూమోహన్ అన్నారు. మండల పరిధిలోని తలెల్మ గ్రామంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం అభివృద్ధిని సాధించిందన్నారు. మండల విస్తరక్ రాయప్ప గౌడ, జిల్లా నాయకులు శ్రీనివాస్, జగన్నాథం, మండల అధ్యక్షుడు నవీన్, పట్టణ అధ్యక్షులు సాయి, నాయకులు శేఖర్, ఖలీల్ పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఇంటింటికి మోడీ పథకాలు అందుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. చౌటకూరు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కర్ణాటక బాగల్కోట్ భువనేష్ పూజ, గుల్బర్గా మల్లు రాయప్పగౌడ, చౌటకూర్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నవీన్, సాయి, శీను, జగ్గిసెట్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సుశీల అంజయ్య

కల్హేర్(నారాయణఖేడ్): అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ గుర్రపు సుశీలఅంజయ్య, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం పనులు, పారిశుధ్యం, తదితర అంశాలపై సూచనలు చేశారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని సభ్యులు అధికారులను కోరారు. ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఎంపీడీఓ సంగ్రామ్, డిప్యూటీ తహసీల్దార్ ఉమర్‌పాషా, ఎంఈఓ శంకర్, ఏఈ శశాంక్, వైస్‌ఎంపీపీ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఘని, ప్రజాప్రతినిధులు కిష్టారెడ్డి, శ్రావణ్‌కుమార్, కిషన్‌నాయక్, గుండమ్మ, సంగప్ప పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సదాశివపేట వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ వినతిపత్రాన్ని అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు కైరంకొండ నర్సింహులు మాట్లాడుతూ నిరుపేద జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించుకోవడానికి సొంత స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీఇచ్చారని తెలిపారు. అసో సియేషన్ గౌరవ అధ్యక్షుడు హాజీ, ప్రధాన కార్యదర్శి నరేష్, ముఖ్య సలహాదారుడు జై రాములు, సంఘం నాయకులు దుర్గాప్రసాద్, వి జయ్ కుమార్, వెంకట్, వెంకటేశం, వీరేశం, రాజు, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఎంఆర్‌సీకి చేరిన పాఠ్య పుస్తకాలు

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి రెండో విడత ఉచిత పాఠ్య పుస్తకాలు ఎంఆర్‌సీకి వచ్చినట్లు ఎంఈఓ మారుతి రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26వేల పైచిలుకు పుస్తకాలు అవసరం ఉండగా గత జూన్ నెలలో 19వేలు వచ్చాయన్నారు. మిగిలిన పుస్తకాలు పూర్తిగా వచ్చినట్టు పేర్కొన్నారు.

◆ సంగారెడ్డి రూరల్ సీఐ బదిలీ

కంది(సంగారెడ్డి): సంగారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివలింగం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటకు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయినట్టు పోలీస్ అధికారులు తెలిపారు.

◆ నూతన కార్యవర్గం ఎన్నిక

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరుకు చెందిన ఏక్తా-86 సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఏక్తా-86 సంఘం గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మణ్, అధ్యక్షుడిగా జయరాం, ప్రధాన కార్యదర్శిగా శ్యామ్, ఉపాధ్యక్షుడిగా డప్పు యాదయ్య, వెంకటేశ్, భాస్కర్, నాగిరెడ్డిని, కోశాధికారిగా వీరప్ప, సంయుక్త కార్యదర్శులుగా కుమార్, కృష్ణమాచారి, కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా గోపాల్, సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఖదీర్, లక్ష్మణ్, శ్రీనివాస్‌యాదవ్ తదితర సభ్యులను ఎన్నుకున్నారు.

◆ రాయిపాడ్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం

పుల్‌కల్(అందోల్): విద్యార్థుల సౌకర్యార్థం మండల పరిధిలోని రాయిపాడ్ నుంచి పుల్‌కల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. ఈ మేరకు సోమవారం ఆర్టీసీ బస్సును జోగిపేట ఆత్మ కమిటీ చైర్మన్ యాదగిరిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని కాలనీలలో సీసీ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 6, 7 బ్లాక్‌లలో సీసీ రోడ్డు పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

◆ మాజీ ఎంపీటీసీకి నివాళి

నారాయణఖేడ్: మండలంలోని జగన్నాథ్‌పూర్ మాజీ ఎంపీటీసీ మాణిక్యం సోమవారం సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి జగన్నాథ్‌పూర్ సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులతో కలిసి సంగారెడ్డిలోని ఆయన నివాసానికి వెళ్లి మాణిక్యం మృతదేహనికి నివాళులు అర్పించారు.

◆ పైప్‌లైన్ నిర్మాణ పనుల పరిశీలన



జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేబీఆర్, వైఎస్సార్ కాలనీలలో చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డితో కలిసి మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ పరిశీలించారు. పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించారు.

◆ అందోల్-జోగిపేట ఆర్డీఓగా పాండు

వట్‌పల్లి(అందోల్): అందోల్-జోగిపేట ఆర్డీఓగా ఆర్.పాండు నియమితులైనట్లు ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన అచ్చంపేట ఆర్డీఓగా పనిచేస్తున్నారు. బదిలీపై రానున్నారు. సోమవారం అందోల్-జోగిపేట ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించలేదన్నట్లు తెలిసింది. ప్రస్తుతం నారాయణఖేడ్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ అందోల్-జోగిపేట ఇన్‌చార్జి ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్నారు.

◆ నేడు మంజీరా నీటి సరఫరా బంద్

జహీరాబాద్: ఈ నెల 4వ తేదీన జహీరాబాద్ పాత మున్సిపల్ పరిధిలో మంజీరా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రహమత్‌నగర్‌లో పంప్ హౌజ్ వద్ద మరమ్మతులు చేపడుతున్న కారణంగా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 1 నుంచి 24వ వార్డుల్లో నీటి సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

◆ సీఐటీయూలో చేరిక

పటాన్‌చెరు టౌన్: బీఎంఎస్‌లోకి వెళ్లిన కొందరు కార్మికులు ఆ సంఘంపై విశ్వాసం లేక సొంతగూటికి చేరుకున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం, యూనియన్ అధ్యక్షులు రాజయ్య అన్నారు. సోమవారం పాశ మైలారంలోని పార్లే ఆగ్రో పరిశ్రమకు చెందిన బీఎంఎస్ కార్యకర్తలు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ వారం రోజుల క్రితమే సీఐటీయూ నుంచి వెళ్లిన కార్యకర్తలు తిరిగి సొంతగూటికి రావటం శుభ సూచకమన్నారు. సీఐటీయూ కార్మికుల కోసం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్‌గౌడ్, జంగయ్య, సుజిత్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొర్లకుంటలో ‘భూసర్వే’

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని నల్తూరు గ్రామ పంచాయతీలోని కొర్లకుంటలో సర్వే నెంబర్ 35లో ఉన్న భూములను సర్వే చేపట్టామని తహశీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 35 సర్వే నెంబర్‌లో ఉన్న భూముల సమస్యపై పలువురు రైతులు కోర్టుకు వెళ్లారన్నారు. దీంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు 35 సర్వేలోని భూముల రైతులతో సమావేశం నిర్వహించి పట్టాదారులు, అసైన్డ్‌దారుల వివరాలు సేకరించి భూసర్వే చేపట్టామని తెలిపారు.